నేడు గిరిజన విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమంత్రి శంఖుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , కేంద్ర మంత్రి తో కలసి శుక్రవారం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి జిల్లా సందర్శనకు సంబంధించి షెడ్యూలులో ఎలాంటి మార్పులు లేనప్పటికీ ముందుగా ప్రకటించిన విధంగా కాకుండా మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకుంటారు. అక్కడే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మరడాం సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో కలసి చేరుకుంటారు. బహిరంగసభలో పాల్గొన్న అనంతరం మరడాం హెలిపాడ్‌కు చేరుకుని విశాఖకు బయలుదేరి వెళ్లనున్నారు. చినమేడపల్లిలో హెలిపాడ్ ఏర్పాటుకోసం నిర్ణయం తీసుకోవ డంతో గురువారం ఉదయం నుంచే ముమ్మరంగా రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పనులు చేపట్టారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్.డి.ఓ. శేషశైలజలు చినమేడపల్లి వద్దకు ఉదయాన్నే చేరుకొని హెలిపాడ్ నిర్మాణం, శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు.

సిఎం టూర్ సాగేదిలా : శుక్రవారం ఉదయం 9గంటల కు గన్నవరం ఎయిర్ పోర్ట్ లో బయలు దేరి 9.45కు విశాఖ చేరుకుంటారు.అక్కడ నుంచి హెలికాప్టర్ లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కలసి 10.30గంటలకు మెంటాడ మండలం చినమేడపల్లి చేరుకుంటారు. 11.05గంటలకు గిరిజన విశ్వ విద్యాలయ పనులకు శంకుస్థాపన చేస్తారు. తిరిగి 11.05 గంటలకు హెలికాప్టర్ లో దత్తిరాజేరు మండలంలోని మరడాం గ్రామంలో బహిరంగ సభ వేదికకు చేరుకుంటారు. 11.30 గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుంది. 12.45గంటలకు సభానంతరం హెలికాప్టర్ లో విశఖ వెళతారు.

కాలువలపై ఆక్రమణలు తొలగించండి

మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ ప్రజలు ఆయా వార్డుల్లో కాలువల పైన అక్రమ నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేనియెడల పారిశుద్ధ కార్మికుల జెసిబి తో ఆ క్రమంలో తొలగిస్తారని మున్సిపల్ కమిషనర్ యస్. శ్రీనివాస రావు అన్నారు.గురువారం మున్సిపల్ కమిషనర్ పట్టణంలో క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, పర్యావరణ ఇంజనీరు మరియు సంబంధిత వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో నాయుడు కాలనీ, ఫ్లైఓవర్ ఏరియాలో పర్యటించారు. నాయుడు కాలనీలో రోడ్డు, డ్రైన్లను పరిశీలించి ఇంటింటి చెత్త సేకరణ మరియు పారిశుధ్య నిర్వహణ ఏవిధంగా జరుగుతున్నదో అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఒక ఏరియాలో ప్రజలు కాలువలు నిర్మించ వలసిందిగా కోరగా నిధులు మంజూరును బట్టి పరిశీలించి చేస్తామని హామీ ఇచ్చారు. నాయుడు కాలనీలో కాలువలలో పేరుకుపోయిన సిల్టును తొలగించి కాలువలను నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు. కాలువల పైన ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని లేనిచో జెసిబితో తొలగిస్తామని ఆదేశించారు.

సీతం విద్యార్థుల అమృత్-2023

నౌకాదళ విజ్ఞాన సందర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు, ఎన్.సి.సి. క్యాడేట్స్ మరియు ఉపాధ్యాయులు, విశాఖలోని నావెల్ డ్యాకార్డ్‌లో అమృత్-2023 పేరుతో నిర్వహిస్తున్న నౌకదళ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భాగం గా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శనలో ఎంతో ఉత్సాహంతో పాల్గొని, నౌకల పరికరాలు, క్షిపణులను, యుద్దవాహనాలను సందర్శించారు. విద్యార్థు లంతా ఆసక్తితో ప్రదర్శనను తిలకించారు.ఈ సందర్శణ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సీతం కళాశాల ఎక్సలార్ తో అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల, ఎక్సలార్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఎక్సలార్ సీతం విద్యార్థులకు వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానాలపైన శిక్షణ ఇస్తుంది. అలాగే ఈ సంస్థ విద్యార్థులకు సంబంధించిన అకాడమిక్ ప్రాజెక్టు మార్గదర్శకత్వం, మలిదశ శిక్షణా కార్యక్రమం తదితర విషయాలలో సహాయం చేస్తుంది. అలాగే ఉపాధ్యా యులకు, విద్యార్థులకు వెబినార్స్, సెమినార్స్ నిర్వహిస్తుంది. అదేవిధంగా ఉపాధ్యాయులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తుంది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి .వి.రామమూర్తి ఎక్సలార్ తో అవగాహన ఒప్పందం జరగడంపై తమ ఆనందం వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పాలవలస గ్రామానికి చెందిన గేదెల అప్పలనాయుడు ఇటీవలే మరణించారు. ఆ కుటుంబానికి వైయస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేల నగదును నామిని అయిన వారు భార్యకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసిపి యువ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు చేతుల మీదుగా అందజేశారు. మిగతా రూ.90 వేల నామిని వ్యక్తిగత ఖాతాలో జమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బుర్లె శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వల్లూరు రాము, అప్పలనాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్ తదితరులు ఉన్నారు

భోగాపురం-ముక్కాం రహదారిలో రోడ్డు ప్రమాదాలు

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలంటూ గ్రామస్తుల విజ్ఞప్తి

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు (ఫైల్)

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం నుంచి ముక్కాం వెళ్లే రహదారి పై ఈ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ నిర్మించాలని రహదారి వెంట ఉన్న గ్రామస్తులు కోరుతున్నారు. ఈ రహదారి పై నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా రహదారి మీదనుంచి పెద్ద క్వారీ లారీలు అమిత వేగంతో తిరుగుతున్నాయని, నెమ్మదిగా వెళ్ళమని లారీ డ్రైవర్లను ఎన్నిసార్లు అభ్యర్థిం చినా వారు వినటం లేదని గ్రామస్తులు అంటున్నారు. చాలామంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఈ రోడ్డు గుండా వెళుతున్నారన్నారు. ముఖ్యంగా పిల్లలు, పశువులు, వృద్దులు రోడ్డు మీదకు వచ్చినప్పుడు వారికీ ఏమౌతుందోనాని భయంగా ఉందని అన్నారు. ఈ రహదారిపై గాబువాని పేట గ్రామం వద్ద ఈ మధ్య 8 సంవ త్సరాల పాప రోడ్డు ప్రమాదంలో చేయి విరిగి తీవ్రంగా గాయపడిందని, సోమవారం ఒక వ్యక్తికి ఆటో డీ కొట్టటడం వల్ల కాలు విరిగిపోయిందని, అలాగే గురువారం కూడా ముంజేరు సచివాలయం వద్ద రోడ్డు ప్రమాదం లో యువకునికి తీవ్ర గాయాలయ్యయి. ఒకే వారంలోనే రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయని వాపోయారు. అసలే రెక్కాడితే గని డొక్కాడని బ్రతుకులలో రహదారి ప్రమాదాల వల్ల చాలామంది కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి వెంట ఉన్న ప్రతీ గ్రామంవద్ద స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, అలాగే వాహన దారులు వేగంగా వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పార్టీని నాశనం చేయడమే మీ ధ్యేయమా..!

మాజీ ఎమ్మెల్యే కోళ్లపై మండల టిడిపి నేతల ధ్వజం

విశాలాంధ్ర-జామి : ఎస్ కోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచు కోటల ఉందని, ఈ సమయంలో పార్టీని సర్వనాశనం చేసేందుకే మీరు కంకణం కట్టుకున్నారా అని మండల టిడిపి అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ జెడ్పిటిసి బండారు పెద్దబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి పైడిబాబులు మాజీ ఎమ్మెల్యే కోళ్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు .గురువారం జామిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసి పనిచేద్దామని ముందుగానే అనుకున్నామని, కానీ నియోజకవర్గ ఇన్చార్జి మాత్రం ఒంటెద్దు పోకడలతో పార్టీ నాయకులకు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రామాల్లో పర్యటించే సమయంలో స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఆమెకు లేదా అని కోళ్లపై ధ్వజమెత్తారు. పార్టీ క్యాడర్ను ఇబ్బందులు పాలు చేస్తే రేపు ఎన్నికలలో ఎంత నష్టం కలుగుతుందో అర్థం చేసుకోలేదా అని అన్నారు. కోళ్ల తీరు కార్యకర్తలకు ఇబ్బందులు కలిగిస్తుందని ఇకపై ఆమె తన వైఖరి మార్చుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా రెండు వర్గాల నుంచి ముఖ్య నేతలతో ఒక కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమాలను నిర్వహిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. సమావేశంలో స్థానిక టిడిపి నేతలు వి.ఏ.నాయుడు, యువనేత చిప్పాడ నాగరాజు, సిరికిపాలెం నాయకుడు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గడప వద్దే పాలన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సచివాలయ వ్యవస్థతో గడప వద్దే పాలన అందుతుందని, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం కొండవెలగాడ, బూరాడపేట, చంద్రమ్మపేటలో సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్య ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. ఎటువంటి అవినీతికితోవ లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ ఛైర్‌పర్సన్ గదల బంగారమ్మ, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు పతి వాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నెల్లిమర్ల నగర పంచాయతీ, రూరల్ మండలాల వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, చనమల్లు వెంకట రమణ, సర్పంచి కర్రోతు వెంకట రమణ, పిఎసిఎస్ అధ్యక్షులు కోట్ల పైడినాయుడు, తదితర్లు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT BOBBILI
E.P.5/2022 IN O.S.22/2017

Between:
A.P. Grameena Vikas Bank, Ramabhadrapuram Branch being Rep. by its Branch Manager ..D.hr
And:
Mudadla Ganga ..... J.Dr
For realization of the Mortgage debt from the J.Dr, the Schedule mentioned landed properties of the J.Dr put for public auction on Dt. **20.09.2023** in the above Honourable Court premises in working hours of the above court subject to Sale Istiyar conditions. Those who are interested can participate in the auction.

SCHEDULE

District : Vizianagaram, Salur Sub-Registry, Ramabhadrapuram Mandal Ramabhadrapuram Panchayat, Ramabhadrapuram village, Patta No.568, Wet lands covered by
S.No.354-2 Ac.0-69 cents or 0-276 Hectors Wet land
S.No.383-12 Ac.0-30 cents or 0-120 Hectors wet land
S.No.385-8 Ac.0-11 cents or 0-044 Hectors wet land
D.hr Value Rs. 2,00,000/-
Amin value Rs.36,12,000/-
J.Dr value not furnished

Sd/-L. Ekadanteswara Rao,
Advocate for D.hr Bank

రాత్రింబవళ్లు వెలుగుతున్న వీధి దీపాలు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొండ లావేరు పంచాయితీ మధుర గ్రామమైన బాడాంలో ఉన్న ఎస్సీకాలనీ లో ఎన్నో సంవత్సరాల నుండి నిత్యం విద్యుత్ దీపాలు రాత్రింబవళు వెలుగుతూనే ఉంటాయి. దానితోపాటుగా బాడాంకు వచ్చిన హెచ్‌టి లైన్ పొలాల్లో చెరువుల్లో నుంచి హెచ్ టి లైన్ రావడం వలన ఎప్పటికప్పుడు కంప్లైంట్ లు ఉండడంవల్ల విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని జగనన్న సురక్ష కార్యక్రమంలోనూ, గడపగడపకు వచ్చినప్పుడు అధికారుల దృష్టిలో పెట్టినప్పటికీ, అధికారులు తగు చర్యలు తీసుకు పోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు కోరుచున్నారు.

'జయహో ఇస్రో... జయహో భారత్'...

భారీ జాతీయ జెండాతో వివేకానంద విద్యార్థులు ర్యాలీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విద్యార్థులు, ఉపాధ్యాయులు చేసిన 'జయహో ఇస్రో.. జయహో భారత్' నినాదాలు మిన్నంటాయి. కోట్లాది కన్నుల ఉత్కంఠకు తెరదించుతూ చంద్ర యాన్-3 విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎస్.కోటలోని శ్రీవివేకానంద కళాశాలల విద్యార్థులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవివేకానంద కళాశాలల కరస్పాండెంట్ సీహెచ్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు సంబరాలు చేసుకుంటూ పాడుకుంటున్నాడని', చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంతో అల్లంతదూరాన ఉన్న నెలరేడు చెంతకు చేరాడన్న పరవశంతో ఉబ్బితబ్బిబవుతున్నాడని వ్యాఖ్యానించారు. కాగా శ్రీవివేకానంద కళాశాలల విద్యార్థులతో కలిసి భవానీనగరుకి చెందిన సీబీఎస్ఈ డాక్టర్ వరలక్ష్మి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకుని ఎస్.కోట షిర్డీసాయి ఆలయం నుండి దేవి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, దేవి జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఇక చంద్రయాన్-3 విజయంతో భారత కీర్తి పతాక ప్రపంచ వ్యాప్తంగా ఎదిగిందని డాక్టర్ వరలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవివేకానంద కళాశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ భాస్కరరావు, డాక్టర్ వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, కరస్పాండెంట్ డాక్టర్ వరలక్ష్మి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయ మని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. గురువారం 35వ డివిజన్ వీటీ అగ్రహారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నగర ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఉపయుక్తంగా నిలవనుంది. 5 సచివాలయాల పరిధిలో 25వేల మంది ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చింది .98 లక్షల రూపాయలతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. నగరంలో 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని అన్నారు. వీటిలో ఇదివరకే రెండు కేంద్రాలు ప్రారంభం కాగా, నేడు వీటి అగ్రహారంలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పేద సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అందుకు తగ్గట్లుగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ మాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేతుల మీదుగా వైద్య కళాశాలను ప్రారంభించేందుకు సన్నహాలు జరుగుతున్నా యన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పూర్తిగా అందుబాటులో ఉన్నారని అన్నారు. వైద్యాన్ని, మందులను పూర్తి ఉచితంగానే అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, స్థానిక కార్పొరేటర్ చందక శ్రీనివాసరావు, జోనల్ ఇన్చార్జిలు డాక్టర్ వి ఎస్ ప్రసాద్, మారం బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వింత ప్రభాకర్ రెడ్డి, వజ్రపు సత్య గౌరీ,బాలి పైడిరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సచిన్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం సువర్ణముఖినది ప్రక్కన ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం శ్రావణ మాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండే శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయ అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు,రామానుజాచార్యులు పూజలను బ్యాచుల వారీగా నిర్వహించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు.పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారంతా భక్తి శ్రద్ధలతో, ఉపవాసం ఉండి పూజలు చేయడం గమనార్హం. అన్ని వర్గాలకు చెందిన భక్తజనం నిర్మలమైన మనస్సుతో పాల్గొని పూజలుచేస్తూ, ప్రదక్షిణలుచేసి పూజలను నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సుల ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో భక్తజనం పెద్ద ఎత్తున తరలి వచ్చారని, కొత్తగా ముడుపుల పూజలకు భక్తులు కొత్తగా ఎక్కువ మంది చేరినట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.శ్రావణశుక్రవారం సందర్భంగా నేడు వరలక్ష్మీవ్రతం వేకువ జామున 4.45గంటల నుండి చేయవచ్చునని తెలిపారు.

25నుండి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

జిల్లా నేత్ర వైద్య అధికారి డాక్టరు జీరు నగేష్ రెడ్డి



విశాలాంధ్ర-పార్వతీపురం: జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు దేశమంతా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి డాక్టరు బీరు నగేష్ రెడ్డి అన్నారు.గురువారం ఆయనవిలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎన్నో లక్షలమంది వరకు పూర్తి అంధత్వముతో బాధ పడుచున్నారని చెప్పారు.కానీ ప్రతీ సంవత్సరం 50వేలు కార్నియాలు నేత్ర దానం ద్వారా లభిస్తుందన్నారు. కావున నేత్ర దానం పై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించి ఎక్కువ మంది నేత్రదానం చేస్తే ఎక్కువ మందికి కంటి చూపును తెప్పించ దానికి అవకాశం ఉందని తెలిపారు.నేత్ర దానం మనిషి మరణించిన తరువాతనే నిర్వహిస్తారన్నారు. ప్రతీ ఒక్కరు నేత్ర దానం చేయాలని కోరారు.

గడప గడపకు ముగింపు సభకు పెద్దఎత్తున ప్రజానీకం

విశాలాంధ్ర, పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట: పార్వతీపురం నియోజక వర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారంతో ముగిసిన సందర్భంగా ఎమ్మెల్యే అలజింగి జోగారావు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాల పరిధిలోని ప్రజా ప్రతినిదులు,వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సీఎం మీటింగు తరహాలో పార్వతీపురం పాత బస్ స్టాండ్ వద్ద ఎమ్మెల్యే జోగారావు ఏర్పాటు చేయడం గమనార్హం. ఒక్కొక్క మండలం నుండి 250 ఆటోలలో 2వేల 500మంది జనాలను తీసుకొని వచ్చే చర్యలు కనిపించింది. వాతావరణం అనుకూలంగా లేకపోయిన నేతలంతా పోటా పోటీగా జనాలను నిర్ణీత సమయంలోగా తీసుకొని వచ్చారు.పార్వతీపురం జిల్లా కేంద్రం గురువారం సాయంత్రం కిటకిట లాడింది. ఒక ప్రక్క శ్రావణ శుక్రవార పూజలుకోసం మార్కెటు కిటకిటలాడాయి. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు,పరిశీలకులు శోభా హైమావతి, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిదులు వైఎస్సార్సీపీ నాయకులు పెద్దఎత్తున తరలి వచ్చారు.

రక్తహీనత నివారణకు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : బాలికలు, గర్భిణీలలో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, శిశు సంక్షేమం తదితర శాఖలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భిణీలకు నిరంతరం సేవలు అందించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యమివ్వాలని, మాతా శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలు, బాలింతల లో రక్తహీనత రాకుండా మందులు, పౌష్టికాహారం అందించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో గల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ద్వారా గ్రామాలలో సర్వే నిర్వహించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను సిఫార్సు చేయాలని తెలిపారు. బాల్యవివాహాలు చేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని, వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం పంపిణీ, నాడు నేడు పనులపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతు బాలికలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలలో రక్తహీనత, పౌష్టికా హార లోపం రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారి వివరాలు సచివాలయానికి తెలియజేసి వారికి నిరంతర పర్యవేక్షణలో మందులు, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, వైద్యశాఖ, మాతాశిశు సంక్షేమ శాఖల సిబ్బందిని సమన్వయపరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమావేశంలో జేసీ ఆర్. గోవిందరావు, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి. భాస్కరరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను బలోపేతం చేయాలి...

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : గిరిజనులు బలోపేతం చేయాలని జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కొండ గౌరి ఉదయ్ కుమార్ కోరారు. గురువారం కురుపాం నియోజవర్గం చిన్న మేరంగిలో వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు ను ఎస్టీ సెల్ అధ్యక్షులు గిరిజనులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సాలూరు, కురుపాంలో ఉన్న గిరిజనులను తమరి సారధ్యంలో బలోపేతం చేయాలని అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీలో కూడా ఎస్టీలను గౌరవిస్తూ వారిని బలోపేతం చేయడానికి తన వంతుగా కృషి చేస్తాను అని తెలియపరిచారు.పరీక్షిత్ రాజు సారధ్యంలో పార్టీలో శక్తివంచన లేకుండా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అలాగే కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కూడా కలవడం జరిగిందని అన్నారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు ను జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు చాలా సంతోషిస్తూ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు గాను ఎస్టీ సెల్ అధ్యక్షులు ఉదయ్, గిరిజన యువజన నాయకుడు అన్నారావు, యూత్ లీడర్ ముప్వల అశోక్, నారాయణ అభినందనలు తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది



విశాలాంధ్ర-కురుపాం: దశాబ్దాల కాలం గా పనిచేస్తున్న వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది సమస్యలు ను గత ప్రభుత్వాలు విస్మరించి వదిలేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన హామీ నిలబెట్టి 23శాతం జీతాలు పెంపు చేస్తూ జీఓ విడుదల చేసి సిబ్బంది జీవితాల్లో వెలుగులు నింపారని ఈసందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే పాముల.పుష్పశ్రీవాణీ ని శన్మానం చేసి జ్ఞాపిక అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపిఎం ఈ.వి.కిషోర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవసరమైన వంతెనను పూర్తి చేయాలి

మాజీ ఎమ్మెల్యే కోలక లక్షణామూర్తి డిమాండ్



విశాలాంధ్ర-కొమరాడ : ప్రజలకు అవసరమైన పూర్ణపాడు ల్యాబేసు వంతెనను పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన పరిరక్షణ వేదిక కన్వీనర్ కోలక లక్షణమూర్తి డిమాండ్ చేశారు. 8వ రోజు పూర్ణపాడు లాభేసు వంతెన కోసం రిలే నిరాహార దీక్ష గురువారం కొనసాగింది. 8 వరోజు రిలే నిరాహార దీక్ష గాను సాధన కమిటీకి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన పరిరక్షణ వేదిక కన్వీనర్ కోలక లక్ష్మణ మూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ విశ్వేశ్వరరావు, పార్వతీపురం మన్యం జిల్లా కళింగ వైశ్య జిల్లా అధ్యక్షులు వడ్డీ గాంధీ మద్దతుగా తెలిపారు. కొమరాడ మండలం లో 31 పంచాయతీలు సంబంధించి అందులో నాగవల్లి ఆవల ఉన్న 9 పంచాయతీలు అతిముఖ్యమైన వంతెన దేవు కోన పంచాయతీ పూర్ణపాడు లాభేసు వంతెన పెండింగ్ పనులు పూర్తిచేసి గిరిజన ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. 2006లో శంకుస్థాపన చేసిన నేటికీ 17 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఈ వంతెన పూర్తికాక పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమేనని అన్నారు. ప్రజా ప్రతినిధులు పదవులకే పరిమితం అవుతున్నారు తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1995లో నాటు పడవ పడిపోయి 32 మంది గిరిజనులు చనిపోయిన ఎప్పటికీ వారికి అవసరమైన వంతెన నిర్మాణం మాత్రం పూర్తికాలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిలిచిపోయిన వంతెన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్ష లో సాధన కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి బత్తిలి శ్రీనివాసరావు పాలక నూకరాజు పకీరు శంకర్రావు లక్ష్మణరావు పోలి నాయుడు తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిఏ కు ఐఏఎస్ ల శిక్షణా బృందం రాక : పీఓ

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎకు శిక్షణలో ఉన్న ఐఏఎస్ ల బృందం రానుందని ఐటిడిఏ పీవో కల్పనా కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీన 14 మందితో కూడిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం జిల్లాలోని సీతంపేట, భామిని మండలాల్లో పర్యటించనుంది. 14 మంది శిక్షణ ఐఏఎస్ లు 2 బృందాలుగా ఏర్పడి, ఒక బృందం సీతంపేట మండలంలో పూతికవలస, రెండవ బృందం భామిని మండలంలో బొడ్డగూడ గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు వారం రోజుల పాటు వీరు ఆయా గ్రామాల్లో పర్యటించి గిరిజనుల జీవన విధానాలు, వారి ఆర్థిక, సామాజిక స్థితగతులు, వీరి సంస్కృతి సాంప్రదాయాలపై అధ్యయనం చేస్తారని తెలిపారు. అంతే కాకుండా గిరిజన గ్రామాల్లో జరిగిన భూసంస్కరణలు, పీసా చట్టం అమలు, వ్యవసాయ విధానాలు, గిరిజన కళలు, యువతకు ఉపాధికల్పన, విద్యావిధానాలు, గిరిజనుల ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకొనే జాగ్రత్తలు వంటి వాటిపై అధ్యయనం చేస్తారని తెలిపారు.బృందంలో 9 మంది పురుషులు, 5 గురు మహిళలు ఉన్నట్లు తెలిపారు. వీరికి భామినిలో వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రెండు బృందాలకు లైజనింగ్ అధికారులుగా సీతంపేట ఏటీడబ్ల్యువో మంగవేణి, పీఎమ్మార్సీ ఏఎంవో కోటిబాబు లు వ్యవహరించనున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు గాయాలు



విశాలాంధ్ర-బెలగాం : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి. గరుగుబిల్లి మండలం వల్లరిగుడబ గ్రామానికి చెందిన ఊడుగు గౌరమ్మ తన ఆరోగ్యం బాగులేదని వైద్యం కోసం పార్వతీపురం ఆసుపత్రికి వెళదామని గ్రామంలోని సాయిరాం గుడి వద్ద నిలబడి ఉండగా పార్వతీపురం నుండి వల్లరిగుడబ గ్రామం వచ్చిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది. దీనితో క్రింద పడిపోవడంతో బస్సు టైరు ఆమె తొడపైకి మట్టివేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ఆమె మనుమడు రౌతు అనిల్ ఆటోలో వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉప్పొంగిన రాళ్ళ గెడ్డ...

నిలిచిన 15గ్రామాల్లో రాకపోకలు



గడసింగిపురం రాళ్ళ గెడ్డ నీటిలో ఇబ్బందులు పడుతున్నా ప్రజలు

విశాలాంధ్ర-కురుపాం: గురువారం కురిసిన వర్షానికి కొండవాగు నీరు తో జియ్యమ్మవలస మండలం గెడ సింగు పురం రాళ్ళ గెడ్డ ఉప్పొంగటంతో సుమారు 15 గ్రామాలకు రవాణా వ్యవస్థ స్థంబించి పోయింది. అవతల ఒడ్డున ఉండిపోయిన ఉద్యోగుల ను ,ప్రజలు ను స్థానికులు సహాయం తో గెడ్డ ను దాటేందుకు సహాయం చేశారు. ప్రజలు ఈ సమస్య పై ఎన్నిమార్లు అర్జీలను పెట్టుకున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం తో ప్రతీఏటా వర్షాకాలంలో 15 గ్రామాల్లో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. అత్యవసర పరిస్థితుల్లో చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పాచిపెంట: నేడు సాలూరు నియోజకవర్గ మెంటాడ మండలంలో నిర్వహించే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతంచేయాలని ఎంపీపీ బి ప్రమీల అన్నారు. మండల కేంద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తన చాంబర్‌లో ఆమె మాట్లాడుతూ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపనకు సాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పాచిపెంట మండలం ముఖ్య నాయకులతో మాట్లాడి పాచిపెంట మండలానికి 31 బస్సులు కేటాయించడం జరిగిందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ముఖ్యమంత్రి సభకు ప్రజల తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే మండల స్థాయిలో వెలుగు సిబ్బందితో మాట్లాడటం జరిగిందని వారు కూడా గ్రామస్థాయిలో ఉన్న సర్పంచ్లకు ఎంపీటీసీలకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

చందమామే చేతికందిన వేళ....



విశాలాంధ్ర-కురుపాం: చందమామ రావే...జాబిల్లి రావే...కొండెక్కి రావే..కోటి పూలు తేవే....బండెక్కి రావే బంతిపూలు తేవే అంటూ అమ్మల పాటలకు ఇక చెల్లదంటూ భారతీయ శాస్త్రవేత్తలు విశేష కృషి తో చంద్రయాన్.3 ద్వారా విక్రమ్ చంద్రుడు పై బుధవారం సాయంత్రం 6.04నిమిషాలు కు సేఫ్ ల్యాండింగ్ అయిన సందర్భంగా ఉపాద్యాయుడు ,ప్రముఖ నఖచిత్రకారుడు పల్ల పరిశినాయుడు అందరికీ అబ్బురపరిచే విధంగా భరతమాత చేతిలో చందమామ ఉన్న చిత్రం వేశారు. ఈ చిత్రం లక్షల మంది ని సోషల్ మీడియా వేదికగా ఆకట్టుకుంది. ఇస్రో శాస్త్రవేత్తలు అపారమైన మేధాసంపత్తుతో ఏదేశానికి దక్కని చంద్రుడు పై భారత్ జాతీయ పథాకాన్ని ఎగుర వేసే అవకాశం సొంతం చేసుకోవడం సగర్వంగా చెప్పుకోదగ్గ విషయం. అంతే కాకుండా 14రోజుల పాటు విక్రమ్ పూర్తి స్థాయిలో పనిచేస్తున్న సమాచారం ఇస్రో కు పంపనుంది.ఇక నుంచి తల్లులంతా కొత్త రాగం నేర్చుకోవాల్సిందే... నువ్వు మారాం చేయకుండా తింటే చందమామ తో కలిసి ఆటలాడిస్తా... పాటపాడిస్తామంటూ కొత్త కథలు చెప్పాల్సిందే మరి.

వన్ చైల్డ్ వన్ ప్లాంటులో భాగంగా అవగాహన ర్యాలీ

మొక్కలు నాటిన తహశీల్దార్ శ్రీనివాస్, సీబీఎస్ఈ స్కూల్ ఫౌండర్ డాక్టర్ వరలక్ష్మి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణంలో 2020లో మొదలైన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ 2020) మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన 'వన్ చైల్డ్ వన్ ప్రోగ్రాం' సీబీఎస్ఈ బోర్డు స్కూల్ తరపున మండలంలోని భవానీనగర్ గ్రామంలో గల డాక్టర్ వరలక్ష్మి స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్.కోట పట్టణంలో గల పోలీస్ స్టేషన్ వద్ద నుంచి షిర్డీసాయిబాబా ఆలయం వరకు వన్ చైల్డ్ వన్ ప్లాంట్ కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ ఏ.నీల, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి, వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ సూచించిన నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా అమలు చేయాలి



విశాలాంధ్ర-బెలగాం : వైద్య ఆరోగ్య శాఖ సూచించిన నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీలో బాగంగా శ్రీ వేంకటేశ్వర నర్సింగ్ హెూమ్, శ్రీ సాయిరాం డయాగ్నొస్టిక్ సెంటర్ లను గురువారం ఆయన తన వైద్య బృందంతో ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రుల పని తీరును పరిశీలించారు. ముందుగా ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు సంబందించిన రికార్డులు పరిశీలించి రెన్యువల్ గడువు తేదీలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్, రోగులు వేచియుండు హాల్, రక్త పరీక్షలు, వాటి రికార్డులు, వైద్య పరికరాలు, ఫార్మసీ, బయో మెడికల్ వ్యర్థాలను అమలు చేస్తున్న తీరు, టాయిలెట్ల పనితీరు, అగ్ని నిరోధక యంత్రాల అమరిక తదితర అంశాలపై పరిశీలించి సిబ్బందిని ఆరా తీశారు. నోటిఫైడ్ వ్యాదులు అయినటువంటి మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా మొదలగునవి గుర్తిస్తే వెంటనే ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేసి జిల్లా ఆరోగ్య కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. రోగుల వివరాలు రికార్డుల్లో స్పష్టంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలను సూచించే పోస్టర్లు విధిగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా వివిధ ఆరోగ్య పరీక్షలకు రోగులు చెల్లించాల్సిన రుసుముల పట్టిక ఆసుపత్రిలో కనిపించేలా ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట డెమో వై. యోగీశ్వరరెడ్డి ఉన్నారు.

పట్టణంలో శ్రావణ శోభ : ప్రధాన రహదారులన్నీ రద్దీ





విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : హిందువులకు అందులో మహిళలకు ఇష్టంగా జరుపుకునే మాసం శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున తమ ఇళ్లలో ప్రత్యేక పూజలు చేస్తే ఎంతో మంచిదని భక్తులకు విశ్వాసం ఇందులో భాగంగా గురువారం పట్టణంలో ఉన్న ప్రధాన రహదారులన్నీ రద్దీగా దర్శనమిచ్చాయి. బంగారం, బట్టలతోపాటు పళ్ళు, పూలను కొనుగోలు చేసేందుకు ఆడవాళ్లంతా విచ్చేశారు. దీంతో కోట, మూడు లంతర్లు, గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, టాక్సీ స్టాండ్ తదితర ప్రాంతాలు రద్దీగా కనబడ్డాయి. అయితే శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పట్టణంలో పోలీసులు ఎక్కడ కనబడని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎక్కడకక్కడ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. పండగ నేపథ్యంలో గురువారం కొంతవరకైనా పోలీసులను ఏర్పాటు చేస్తే బాగున్నని ప్రయాణికులు అభిప్రాయపడ్డారు. పెరిగిన పళ్ళు ,పూలు ధరలు. శ్రావణ మాసం అంటేనే పళ్ళకు పూలకు ప్రసిద్ధి ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రత్యేక పూజలను నిర్వహించడం గత కొంతకాలంగా వస్తున్న ఆనవాయితీ దీనినే ఆసరాగా తీసుకున్న దళారులు గత కొంతకాలంగా వస్తున్న సరుకులను నిల్వచేసి గురువారం వాటి రేట్లను రెట్టింపు చేశారు కొబ్బరికాయ, అరటి , జామ, యాపిల్, ద్రాక్ష తదితర పల్ల రేట్ల రెట్టింపు చేశారు కొబ్బరికాయ ధర నిన్నటి వరకు 20 రూపాయలు పలకగా గురువారం ఏకంగా 35 రూపాయలు పెరగడం విశేషం. అలాగే గులాబీ, చామంతి ,బంతి తదితర పువ్వుల రేట్లు సైతం శ్రావణమాసం సందర్భంగా రెట్టింపు చేశారు. ఇక పండగ నేపథ్యంలో వీటిని ఎలాగైనా కొనుక్కోవాలని తప్పనిసరి పరిస్థితుల్లో వీటిని కొనుగోలు చేశారు.

ద్వై వార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 12,653 మందికి రూ. 57.9 కోట్ల లబ్ధి

విశాలాంధ్ర- విజయనగరం: నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 12,653 మందికి రూ. 57.98 కోట్ల మేర లబ్ధి చేకూరింది. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి రాధత్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ రఘురాజు, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు రూ. మెగా చెక్కు ను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, బీసీ సంక్షేమ శాఖ అధికారి యశోధన రావు, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

సాలూరు పట్టణంలో ఆహా క్యాంటీన్ ప్రారంభం



విశాలాంధ్ర-సాలూరు టౌన్: ఆహా క్యాంటీన్ ద్వారా సక్రమమైన ఆహార ఫలాలు లభిస్తాయని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వంగపండు అప్పల నాయుడు పేర్కొన్నారు. గురువారం సాలూరు పట్టణంలో పురపాల సంఘం మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ను వైస్ చైర్ పర్సన్ వంగపండు అప్పలనాయుడు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంటీన్ లో ఆహారాన్ని సక్రమమైన ధరలకు అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ క్యాంటీన్ బొంతలకోటి. గౌరీ సాయి జగన్నాథ మహిళా సంఘ సభ్యురాలకు సాలూరు పట్టణ సమాఖ్య ద్వారా13వేల విలువగల కియోస్కి ఇప్పించారు. క్యాంటీన్ లో అల్పాహారాన్ని సరసమైన ధరలకు అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూరి నాయుడు, వార్డ్ కౌన్సిలర్ రాపాక మాధవ రావు,బలభద్ర శ్రీనువాసురావు, గులిపల్లి నాగేశ్వర రావు,పప్పల లక్ష్మణ రావు,పాలవలస మధుసూదన రావు,మాజీ చైర్ చైర్మన్ జర్జాపు ఈశ్వర్ రావు.పిరిడి రామకృష్ణ,కర్రి.అప్పలస్వామి,హరి బాలాజీ, సత్యవరప్రసాద్, మెప్మా సీఎంఎం ఏ.పుష్ప, సీఓ డీఈఓ, ఆర్పీలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అన్యాయం : సిటూ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చలో అసెంబ్లీకి బయలుదేరిన కార్మిక సంఘ నాయకులను, కార్మికులను గృహనిర్బంధములు చేయడం,అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని సిఐటియు జిల్లాకమిటి సభ్యులు ఖండించారు. మున్సిపల్ ఆప్కాస్ విధాన పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ వర్కర్స్ క్లాప్ ఆటోడ్రైవర్ సమస్యలు పరిష్కరించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, లేదా! సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక రూపంలో ప్రభుత్వానికి అధికారులకు సుదీర్ఘకాలంగా తెలుపుతున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేసేటందుకు వెళుతున్న మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం పోలీసులుచే నిర్బంధించడం అన్యాయమని కార్మికులందరూ సిఐటియు ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణంలో ప్రధాన రహదారిలో ప్రదర్శన చేసి ఏపీఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి యమ్మల మన్మధరావు జిల్లా కమిటీ సభ్యులు వి.ఇందిరా పట్టణ సిటూ నాయకులు బంకూరు సూరిబాబు పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాకల సన్యాసి రావు సంచాన ఉమా పాల్గొన్నారు. కార్మికుల జిల్లా అధ్యక్షులు నాగవంశం శంకర్రావు, నాగవంశం మల్లేష్, మామిడి శివ, నాగవంశం నిర్మల, గంగయ్యలు, పదాల గాంధీ, నరేష్ ,గౌరమ్మ, ఇప్పలమ్మ,లక్ష్మి సుజాత మరియు మేస్త్రీలు డ్రైవర్లు వాటర్ సెక్షన్ కార్మికులు పాల్గొన్నారు.

పొలంబడి లో మిత్ర, శత్రు పురుగులపై అవగాహన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పొలంబడి కార్యక్రమం లో మిత్ర, శత్రు పురుగులను గుర్తించుట, చేపట్టాల్సిన కార్యక్రమాలపై రైతులకు మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అవగాహన కల్పించారు. మండలంలోని సంతగైరమ్మపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె.రవీంద్ర ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొలంబడి నాల్గవ వారంలో భాగంగా క్షేత్ర స్థాయిలో ఏఈఎస్ఏ కార్యక్రమంలో పొలం పరిసరాల పరిశీలన, మిత్ర పురుగులు, శత్రు పురుగులను గుర్తించడంతో పాటు చార్ట్ మీద రాసి రైతులకు వివరించారు. ఇక ఆకులను చివరి భాగంలో కత్తిరించుట, (డీటిల్లరింగ్) అధిక సాంద్రతలో పిలకలు వచ్చిన చోట పిలకలను తీసివేయుట వంటివి చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎల్.రవి చంద్ర కుమార్, ఎండీ వివేక్, జి.భాస్కర్, జెడ్బీఎన్ఎఫ్ సిబ్బంది ఈశ్వరమ్మ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్.బి.కెలలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల ఏర్పాటు



విశాలాంధ్ర-పాచిపెంట: ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రకృతి సేద్య కషాయాలను తయారుచేసి తక్కువ ధరలకే రైతులకు అందించేటందుకు రైతు భరోసా కేంద్రాలలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి కే తిరుపతి అన్నారు ఈ వనరుల కేంద్రాలలో ద్రవ జీవ అమృతము ఘన జీవామృతం దశపత్ర కషాయం బ్రహ్మాస్త్రం అగ్నిస్త్రం వంటి కషాయాలతో పాటుగా పంచగవ్య మీనామృతం వంటి పంటల పెరుగుదలకు ఉపయోగపడే ఉత్పత్తులు తో పాటుగా జిగురు పళ్ళాలు లింగాకర్షక బుట్టలు నవధాన్య విత్తనాలు కూరగాయల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ప్రకృతి సేద్య ప్రతినిధులను సంప్రదించాలని కోరారు ఈ సందర్భంగా పాంచాలి మరియు రాయి గుడి వలస రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను సందర్శించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు కేవలం రసాయనాల మీద మాత్రమే ఆధారపడిపోకుండా ప్రకృతి వ్యవసాయాన్ని సాంప్రదాయ రసాయన సేద్యంతో మిళితం చేసి సాగు చేసినట్లయితే ఖర్చు తగ్గి నాణ్యమైన అధిక దిగబడులను పొందవచ్చని తెలిపారు రైతులందరూ తాము పండించే అన్ని పంటలను ఈ పంట లో నమోదు చేసుకోవాలని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి తిరుపతి నాయుడు విఏఏ శ్రీను సాయి గణేష్ ఐ సి ఆర్ పి రమణ, రైతులు పాల్గొన్నారు.

చంద్రయాన్ 3 విజయవంతం పై హర్షం



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయం పట్ల ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (ప్రభుత్వ బాలికల కళాశాల) అధ్యాపకులు, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ చంద్రయాన్ 3 విజయం వల్ల భారతదేశ గొప్పతనం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. చంద్రయాన్ 3 లో విక్రమ్ ఆర్బిట్ ద్వారా ప్రజ్ఞాన్ చంద్రుడిపై దిగడం వల్ల దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన మొదటి దేశంగా భారతదేశం కీర్తిని గడిచిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు శివాజీ, సురేంద్రనాథ్, రాజేష్, మంజుల, మూర్తి (సతీష్ మాస్టర్), రహీం షేక్ లాల్ తదితరులు భారత జాతీయ పతాకాన్ని చేతబూని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మనకు సమాంతరంగా రష్యా ప్రయోగించిన లూనా 25 విఫలం అవడం వల్ల భారతదేశం ప్రయోగం పట్లా భయపడినప్పటికి భారతదేశ ప్రయోగం చంద్రయాన్ 3 సురక్షితంగా చంద్రుడిపై దిగడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివాజీ, సురేంద్రనాథ్, రాజేష్, మూర్తి (సతీష్ మాస్టర్) మంజుల, రహీం షేక్ లాల్, కళ్యాణి కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

విశాలాంధ్ర-సీతానగరం: పరిసరాల పరిశుభ్రత పాటించండని, దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సీతానగరం పి హెచ్ సి వైద్యులు శిరీష, సబ్ యూనిట్ అధికారిలు కోరారు. గురువారం వారు అంటిపేట గ్రామాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.అంటువ్యాధుల వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్రైడే డ్రైడే గూర్చి కూడా వివరించారు. ఈకార్యక్రమంలో సచివాలయం వైద్య సిబ్బంది,గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపలో పథకాల అమలుతీరును తెలుసుకున్న డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో 27వ డివిజన్ స్టేడియం పేట కాలనీ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పాలన పట్ల, అందుతున్న పథకాలు పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో పథకాలు అందడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. నవరత్నాలు అమలులో దేశంలోనే ఆదర్శంగా ప్రభుత్వ పాలన నిలుస్తుందన్నారు. దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ప్రభుత్వ పథకాలు జమ కావడంతో ప్రజలలో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధతో నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేసినట్లు అయిందన్నారు. డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్ మాట్లాడుతూ మాటతప్పని మడమతిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మరోసారి ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత తదితరులు పాల్గొన్నారు.

కె. వెంకటాపురంలో పొలంబడి



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కె.వెంకటపురం గ్రామంలో గురువారం డా. వైయస్ఆర్ పొలంబడి కార్యక్రమంను ఏఓ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా యాంత్రీకరణ విధానంలో వరినాట్లు వేసిన పొలం మరియు సాధారణ పద్ధతిలో నాట్లు వేసిన పొలంలను పరిశీలించడం జరిగినది. సాధారణ పద్ధతిలో పొలంలో యాంత్రీకరణ పద్ధతిలో వేసిన పొలం కంటే ఎక్కువ కుదుళ్ళ ఉండటం గమనించడం జరిగిందన్నారు. ఇలా ఎక్కువకుదుళ్లు ఉండటం వలన మొక్కలకు గాలి వెలుతురు సరిగా తగలక ఎక్కువగా పీక పురుగు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.రైతులు తమ పొలములో తగిన దూరం ఉండేలా నాట్లు వేసుకోవాలని సూచించారు. లేని యెడల పొలములో కాలిబాటలు తీసుకోవాలని తెలిపారు .దీనివల్ల మొక్కలకు గాలి వెలుతురు తగలడంతో పాటు ఎరువులు వేసుకొనుటకు, కలుపు నియంత్రణకు ఉపయోగ పడుతుం దన్నారు. ఆదేవిధంగా పొలంబడి పొలంనందు అగ్గితెగులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 మి"లి" ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసు కోవాలని తెలిపారు. ఈపంట నమోదు ప్రతి ఒక్క రైతు చేసుకోవాలి అని తెలియచేశారు. ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 15 వ తేది వరకు గడువు ఉందని తెలిపారు.దీని ద్వారా రైతు భరోసా కేంద్రం ద్వారా ఇచ్చే ఎరువులు, ఇన్సురన్స్, ఇన్పుట్ సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితోపాటు గ్రామ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, లంక సూరి సుబ్రమణ్యం బుడితి గౌరునాయుడు, బుడితీ ముకుందరావు, పొలంబడీ రైతులు, గ్రామపెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

స్పందనలో వచ్చిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

ఎంపీడీవో మల్లికార్జున్ రావు



విశాలాంధ్ర-కొమరాడ: స్పందన కార్యక్రమం వచ్చిన పలు విడతలను త్వరగతగా పరిష్కారం చేయాలంటూ ఆయన అన్నారు గురువారం ఎంపీడీవో మల్లికార్జున రావు విక్రం పురం గుణాల పురం కలికోట గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రతి సోమవారం స్పందన వచ్చిన ప్రజలు ఒక్క సమస్యలు వెంటనే పరిష్కారాలు చేయాలంటూ సచివాలయ సిబ్బందికి స్పందన వచ్చిన వెనకలు పెండింగ్ ఉంటే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందికి

మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్‌చెయ్యాలి

లేకుంటే నిరవధిక ఆందోళన తప్పదు...



విశాలాంధ్ర-సాలూరు టౌన్: పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులేషన్ చెయ్యాలి అని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.వై నాయుడు డిమాండ్ చేశారు. గురువారం సాలూరు పట్టణం మున్సిపల్ కార్మికులను రెగ్యులేషన్ చేయాలని రాస్తారోక చేపట్టారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న 40 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విభాగాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్యం ,ఇంజనీరింగ్ తదితర కార్మికులందరినీ జగన్ ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, లేదా సమాన పనికి సమాన జీతం అమలు చేయాలని అన్నారు. నేడు చలో విజయవాడ జరుగుతుందని అన్ని జిల్లాల్లో కూడా నిరసన కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని తెలియజేశారు. కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలని సాలూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ ,బోసు బొమ్మ, ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా ప్రదర్శన చేసి, అనంతరం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేపట్టామని అన్నారు. ఎన్నికలప్పుడు జగన్ ను కార్మికుల ఓట్ల గుర్తుకొస్తున్నాయని కుర్చీ దొరికాక కార్మికులను మరిచిపోయారని విమర్శించారు. మున్సిపల్ కార్మి కులు ఇప్పటికే రెండు నెలలుగా నిరవధిక ఆందోళన చేస్తున్నారు. పట్టణాల్లో కార్మికులకు కనీసం సబ్బులు,నూనెలు ,చెప్పులు కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఉంది. చనిపోయిన కుటుంబాలకి ఉద్యోగాలు నియమించడం లేదు. ఇంజనీరింగ్ వర్కర్లకు రిస్క్ అలవెన్స్ ఇవ్వడం లేదని, క్లాప్,ఆటో డ్రైవర్లకు కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారో తప్ప జీతం జీవో ప్రకారం అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో నిరవధిక ఆందోళన కార్యక్రమానికి యూనియన్ పిలుపునిస్తుందని ఆ పరిణామాలు అన్నిటికి ప్రభుత్వం, అధికారి అంతరంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ మహిళా కార్యదర్శి టీ.ఇందు, సాలూరు పట్టణ అధ్యక్షుడు టి.శంకర్రావు, మీడియా ఇంచార్జ్ శ్రీనివాసరావు, నాయకులు స్వప్న, పోలిరాజు,సీత, వెంకట్రావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య, గ్రీన్ అంబాసిడర్ల ర్యాలీ



విశాలాంధ్ర-శృంగవరపుకోట: తమ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు ఎస్.కోట పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ కింద స్థాయి అధికారులకు ఇచ్చిన ఆదేశం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 680 ప్రకారం స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల రూపాయలు జీతం చెల్లిస్తామంటూ ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని, బకాయి వేతనాలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ కల్లా ప్రతి ఒక్క కార్మికునికి జీతాలు చెల్లించాలని, 2015లోను మరియు 2013 జూలై 23వ తేదీన హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అలాగే సుప్రీంకోర్టు 2019లో ఇచ్చిన జీవో నెంబర్ 96 ప్రకారం ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనము, గుర్తింపు కార్డులు, ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని వేతనాలు పెంచాలని సూచించారు. గ్రామపంచాయతీ, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులను టెండర్లతో సంబంధం లేకుండా పారిశుధ్య కార్మికులందరినీ విధుల్లో కొనసాగించాలని, అలాగే యూనిఫారం, భద్రత పరికరాలు టవల్స్, సబ్బులు, శానిటైజర్, కొబ్బరి నూనె ఇవ్వాలన్నారు. అలాగే ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్పద్ధతిలో పనిచేస్తున్న వారిని క్రమబద్దీ కరించాలన్నారు. పంచాయతీ నిధుల్లో ఏదో ఒక నిధిలో కార్మికులకు వేతనాలు చెల్లించాలని హైకోర్టుఆదేశాలు ఇవ్వడం జరిగిందని, పైన తెలిపిన ఈ సౌకర్యాలు అమలు చేసి పారిశుద్ధ్య కార్మికులను కాపాడాలని హితవుపలికారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ముత్యాలు, గ్రీన్ అంబాసిడర్ల సంఘం మండల అధ్యక్షులు ఎన్.చిన్నారావు, గ్రీన్ అంబాసిడర్ సంఘం మండల కార్యదర్శి బి.గంగరాజు, కార్మికులు తోత్తడి సన్నిబాబు, మొయ్య దేవా, జగ్గారావు, గోపి, ఈశ్వరరావు, మురళి, చంద్రయ్య, ఎర్రి నాయుడు, రాము పాల్గొన్నారు.

జూట్ కార్మికుల పిఎఫ్ సొమ్ము కట్టించే బాధ్యత ఎమ్మెల్యేదే...

సిఐటియు జిల్లా కార్యదర్శి పి.శంకరరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: శ్రీలక్ష్మి శ్రీనివాస జూట్ మిల్లు నూతన పర్మినెంట్, బదిలీ కార్మికులకు పిఎఫ్ సొమ్ము కట్టించే బాధ్యత ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుదేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020 ఫిబ్రవరి నాటికి కార్మికులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటి, పిఎఫ్ బకాయిలు చెల్లిస్తామని 2019లో ఎమ్మెల్యే సమక్షంలో ఆదర్శ కార్మిక సంఘం, కార్మిక శాఖాధికారులు ఆధ్వర్యంలో ఒప్పందం జరిగినప్పటికీ ఎన్నో పోరాటాలు చేస్తే పాత పర్మినెంట్ కార్మికులకు గ్రాడ్యుటి బకాయిలు చెల్లించినప్పటికి నూతన పర్మినెంట్, పాత పర్మినెంట్, బదిలీ కార్మికులకు పీఎఫ్ బకాయి రూ.2.30కోట్లు చెల్లించకపోవడంతో కార్మికులకు పీఎఫ్ పింఛన్ రావడం లేదన్నారు. 1500మంది కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్ బకాయి రూ.2.30 కోట్లలో రూ.60లక్షలు మాత్రమే కెవిఆర్ చెల్లిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని యాజమాన్యం అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల పిఎఫ్ బకాయి చెల్లించేలా ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు.

26న జూట్ మిల్లు వద్ద కార్మికులతో సమావేశం

జ్యూట్ కార్మికులకు జరిగిన అన్యాయంపై ఈనెల 26న శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లు వద్ద కార్మికులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు చెప్పారు.

సమావేశంలో పిఎఫ్ బకాయిలపై చర్చించి కార్యక్రమాన్ని రూపొందిస్తామని చెప్పారు. సమావేశానికి శనివారం ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు బి.శ్రీనివాసరావు, కార్మికుడు శంకరరావు ఉన్నారు.

జన్మదిన సందర్భంగా 450 మందికి అన్నదానం

అభినందించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ళ



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేపాడ మండల తెలుగు యువత నిరుజోగి అమ్మ తల్లి నాయుడు నాగరత్నం దంపతుల కుమారుడు నిఖిల్ జన్మదినం సందర్భంగా 450 మందికి అన్నదానికి కార్యక్రమం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన శృంగవరపు కోటలో గల అన్నా క్యాంటీన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్ లు అమ్మ తల్లి నాయుడు దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ ఎదుట వ్యక్తికి సాయంతో పాటు దానం చేసే గుణం కలిగి ఉండడం గొప్పదని అలాగే అన్ని దానంలలో అన్నదానం గొప్పదని భావించి నాడు తెలుగు దేశ ప్రభుత్వం హయాంలో జాతీయ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజు నిరుపేదల కడుపు నింపే వారని 2019లో వైసిపి అధికారం వచ్చిన వెంటనే అన్నా క్యాంటీలను మూతపడేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని, అయినా అధికారంలో లేకపోయినా నేడు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మరలా నిరుపేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి నిరుపేదల కడుపు నింపుతున్నారని ఆ ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు. అలాగే అదే బాటలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నడుస్తున్నారని అనదానికి ఇదే నిదర్శనమని, తెలుగు దేశం పార్టీ ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వమని నియోజకవర్గ ప్రజలు గుర్తుంచు కోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అలాగే వేపాడ మండలం సింగరాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అమ్మ తల్లి నాయుడు నాగరత్నం దంపతుల కుమారుడు నిఖిల్ జన్మదినం పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని అలాగే నిఖిల్ కు ఆ భగవంతుడు కృప చూపి ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి గణేష్, భోజంకి మహేష్, గోకేడ నాగభూషణం,రంది మహేష్, నాగిరెడ్డి ముత్యాల నాయుడు,కోటాన అప్పలనాయుడు,గొర్రిపోటి సంజయ్ నాయుడు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సి.ఎం.సభ ఏర్పాట్లను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కోసం జిల్లా యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లను ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి మంత్రులకు ఏర్పాట్లపై వివరించారు. మరడాం సభా వేదికను పరిశీలించి అక్కడ చేసిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలకు తావు లేకుండా చేసి విజయవంతం చేయాలని కోరారు. చినమేడిపల్లి వద్ద శంకుస్థాపన ఏర్పాట్లను కూడా మంత్రులు తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ 3 విజయోత్సవ సంబరాలు జరుపుకున్న శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రునిపై పంపిన చంద్రయాన్ 3 విజయవంతం అవడంతో దేశమంతా సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు(సి.హెచ్ రమణ) ఆధ్వర్యంలో గురువారం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద గల క్లబ్ నడక మైదానంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. క్లబ్ సభ్యులంతా జాతీయ జెండాతో జయహెూ భారత్,భారత్ మాతాకి జై అనే నినాదాలతో హెూరెత్తించి దేశభక్తిని చాటుకున్నారు. క్లబ్ సభ్యులందరూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈ వేడుకలకు హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎన్. ప్రకాశరావు మాట్లాడుతూ ప్రపంచలో ఉన్న ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ రోజు అని, ప్రపంచంలోనే మొటటమొదటి సారిగా చంద్రుని దక్షిణ భాగంలో చంద్రయాన్ 3 ను విజయవంతంగా పంపిన ఘనత మన భారత దేశం చరిత్రలో నిలిచిపోతుందని, ప్రపంచ దేశాలు మన భారత్ వైపు చూసేలా ఇంతటి ఘనతను సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు, ప్రధానమంత్రి మోడికు క్లబ్ సభ్యులందరూ అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోట్ల సత్యనారాయణ, కోశాధికారి జి. గోవిందరావు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, క్లబ్ పెద్దలు పైడయ్య,వల్లూరి శ్రీనివాసరావు, తాడ్డి ఆదినారాయణ, పాత్రుడు, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు,పెనుమత్స అప్పలరాజు,జనార్ధన్ మాస్టారు, శ్రీనివాసరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలపై పోరాటం చేయాలి

దేశం పార్టీ రాష్ట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి పిలుపు

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలపై పోరాటం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మీ పిలుపునిచ్చారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడు సివేరి దొన్నుదొర అధ్యక్షతన ఎస్టీ సెల్ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల మాజీ ఎంపీపీ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించిన దృష్ట్యా వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి 2024లో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో దేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మైదాన ప్రాంత ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారుణాయాక్, ఎమ్మెల్సీ అశోక బాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని తెలిపారు.

స్వార్థ ప్రయోజనాలకై యూనివర్సిటీ స్థల మార్పు

విశాలాంధ్ర -గజపతినగరం: స్వార్థ ప్రయోజనాల కోసమే గిరిజన యూనివర్సిటీ స్థల మార్పు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ గురువారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో 500 ఎకరాల్లో 10 కోట్లతో గిరిజన యూనివర్సిటీకి స్థలం కేటాయించి ప్రహరీ గోడ కట్టడం జరిగిందని తెలిపారు 2014లో మారిన ప్రభుత్వం హయాంలో ఎస్ కోట నియోజకవర్గంలో భూములు ధరలకు రెక్కలు రావడంతో మనసు అంగీకరించక ఈ నాలుగున్నర సంవత్సరంలో గుర్తుకురాని వర్శిటీ ప్రస్తుతం దత్తిరాజేరు మండలంలో 390 ఎకరాలు మెంటాడ మండలంలో 155 ఎకరాల్లో 37 కోట్లతో నిర్మించ తలపెట్టిన గిరిజన యూనివర్సిటీ 85% ప్రభుత్వం జీవో నెంబర్ 260 లో ఏపీ ప్రభుత్వం దారాదత్తం ఎవరికి చేస్తుందన్నారు. కుడి కాలువకు పరిహారం కావా లన్నా ఇవ్వకుండా చేశారని ఆర్థికంగా అతలాకుతం అవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు లంక చిన్ననాయుడు లంక సత్యనారాయణ కర్రీ ఆదినారాయణ పిన్నింటి లక్ష్మీనాయుడు తదితరులు పాల్గొన్నారు:

బిందు సేద్యంతో రైతులకు ఎంతో మేలు



విశాలాంధ్ర- జామి :బిందు సేద్యం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి రైతు అవగాహన కల్పించుకోవాలని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎస్.వి లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం మండలంలోని కలగాడ గ్రామంలో ఏపీఎంఐపీ ద్వారా మంజూరైన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమును ఆయన పరిశీలించారు. గ్రామంలోని బండారు భవాని అనే మహిళ రైతుకు ఈ డ్రిప్ సిస్టం మంజూర అయిందన్నారు. బిందు సేద్యం చేసే ఆసక్తిగల రైతులు తమను సంప్రదిస్తే ప్రభుత్వ రాయితీతో సిస్టం అందజేస్తారన్నారు. ఈ బిందు సేద్యం ద్వారా నీటిని ఆదా చేసుకోవడమే కాక విద్యుత్ బిల్లు తగ్గుతుందని, సాగు ఖర్చు చాలా వరకు తగ్గుతుందని ఆయన తెలిపారు. అలాగే దిగుబడి సైతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బహులార్ధ పంటల సాగు రైతుకు లాభదాయకం



విశాలాంధ్ర-పూసపాటిరేగ. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా బహుళార్థ పంట సాగువల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ఆదాయం కూడా ఎక్కువగా వస్తుందని కాలాలతో సంబంధం లేకుండా సంవత్సరం పొడుగునా ఆదాయం వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు లక్ష్మివారం గణపరెడ్డి పాలెం లో జరిగిన అవగాహన సదస్సులో అధికారులు పాల్గొన్నారు రైతులకు 10 సెంట్లు విస్తరణ కలిగిన భూమిలో పలు రకాల పంటలు వేయడం ద్వారా నెలకి 15 నుంచి 20 వేల రూపాయలు ఆదాయాన్ని పొందొచ్చని తెలిపారు ప్రకృతి వ్యవసాయ రైతు శాస్త్రవేత్త రామపురెడ్డి కృష్ణవేణి వ్యవసాయ క్షేత్రంలో పంటలు పండించి చూపించారు ఈ కార్యక్రమంలో ఆర్ రామకృష్ణ, జె. శ్రీనివాసరావు, ఆర్ఆర్ నారాయణరావు. జై మంగమ్మ నెంబర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు అన్నిరకాల చర్యలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళల ఆర్థిక స్వావలంబనకు అన్ని విధాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మెప్మా అర్బన్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మార్కెట్లో వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన మరియు అమ్మకాలను ఏర్పాటు చేశారు. మెప్మా మార్కెట్ ను డిప్యూటీ స్పీకర్ పోలగట్ల వీరభద్రస్వామి ఆశాంతం తిలకించారు. డ్వాక్రా మహిళలతో కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్,కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు మీడియాతో మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తే మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్న ఉద్దేశంతో నెలకు ఒక రోజు అర్బన్ మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలోని ప్రధాన కూడలైన నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు డ్వాక్రా మహిళలకు ఆదరణ కలిగించే విధంగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా జగనన్న మహిళా మార్టులను కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయిన నాడే ఆయా కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ లయ యాదవ్, కమిషనర్ ఆఫ్ శ్రీ రాముల నాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,జోనలించార్జిలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా వైయస్సార్ భీమా

డిసిసిబి చైర్మన్ వి.వి చినరాము నాయుడు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని నీలకంఠ రాజపురం గ్రామానికి చెందిన నీమిడితల్లి ప్రసాద్ (దేవా) అనారోగ్యంతో మృతి చెందడంతో నామిని అయిన మృతుని భార్య మౌనిక కు వైయస్సార్ బీమా పథకం కింద మంజూరైన బీమా సొమ్ము రూ.10 వేలను దహన సంస్కరణ నిమిత్తం గురువారం డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరిల చేతుల మీదుగా గురువారం అందజేశారు. అలాగే మిగిలిన రూ.90 వేలను నామినీ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ వి.వి చినరాము నాయుడు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుతోపాటు ఆసరా అయిన వ్యక్తులు మరణించి కుటుంబానికి దూరమైతే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడుతుందని అలాంటి కుటుంబానికి అండగా ఉండాలని సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ బీమా పథకం పెట్టి ఆసరాగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, గ్రామ వాలంటరీ పాల్గొన్నారు.

నవరత్నాలు, ద్వైవార్షిక నగదు మంజూరు పథకంపై లబ్ధిదారుల్లో ఆనందం

విశాలాంధ్ర-పార్వతీపురం : నవరత్నాలు, ద్వైవార్షిక నగదు మంజూరు పథకం కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అవసరమైన ధృవపత్రాలు అందజేసి, సాంకేతిక కారణాలను సరిదిద్ది పథకాలను అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తంచేసారు. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన బి. మహేష్ మాట్లాడుతూ తాను గతకొన్ని సంవత్సరాలుగా ఇంటి దగ్గర లాండ్రీ పెట్టుకొని బట్టల ఇస్త్రీ చేసుకొంటూ జీవనం కొనసాగిస్తున్నానని, గత సంవత్సరం బ్యాంక్ ఖాతాతో ఆధార్ అనుసంధానం కానందున నాకు చేదోడు పథకం అందలేదని, మా వాలంటరీతో చెప్పి బ్యాంకు ఖాతాతో ఆధార్ అనుసంధానం చేయడమైనందున ప్రస్తుతం అర్హత పొందడంతో చేదోడు పథకం అందుతుందన్నారు. నాకు ఇప్పుడు చేదోడు పథకం ద్వారా 10 వేల రూపాయలు మంజూరైందని ఈ సొమ్ముతో వ్యాపారం అభివృద్ధి చేసుకొంటానని తెలిపారు. అంతేకాకుండా తన కుమారునికి 15 వేల రూపాయలు అమ్మఒడి వస్తుందని, నాయనమ్మకు వృద్ధాప్య పింఛన్ క్రింద రూ. 2.750 వస్తుందన్నారు. ఈ విధంగా పలు రకాల సంక్షేమ పథకాలు అందడంతో మా కుటుంబం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన నాయనమ్మకు గతంలో ఎన్ని సంవత్సరాలు తిరిగిన రాని పింఛన్ జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాతే అందినదని, మాకు పలు రకాల పథకాలు అందుతున్నాయని తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేసారు. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన ఆర్. చిరంజీవి మాట్లాడుతూ తాను టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నానన్నానని, మా వాలంటరీ వచ్చి చేదోడు పథకం గురించి చెప్పడంతో నేను ఆ పథకానికి దరఖాస్తు పెట్టుకున్నానని, కానీ టెక్నికల్ ఇబ్బందుల వల్ల గతంలో ఆ పథకం అందలేదని, జగనన్న సురక్ష పథకంలో అధికారులకు తెలియజేయగా ఇప్పుడు ఆ సమస్య తీర్చి పథకం అమలు చేసి చేదోడు పథకం ద్వారా డబ్బులు అందిస్తున్నట్లు తెలిపారు. చేదోడు పథకం ద్వారా 10వేల రూపాయలు మంజూరయిందన్నారు. ఈ సొమ్ముతో వ్యాపార అభివృద్ధి చేసుకొంటానని తెలిపారు. అంతే కాకుండా తనకు వికలాంగుల పింఛన్ కూడా వస్తుందని, కుమారునికి అమ్మఒడి కింద 15 వేల రూపాయలు అందుతున్నాయని, ఇదంతా ప్రభుత్వం పారదర్శకపాలన వలన వారికి లబ్ధిచేకూరిందన్నారు. ఈ పథకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి వారి కుటుంబం ఎంతో రుణపడి ఉంటామన్నారు. పార్వతీపురం పట్టణానికి చెందిన బి. హిందుకుమారి మాట్లాడుతూ తన భర్త కూలి పనులు చేసుకొంటూ చాలీచాలని డబ్బులతో జీవనం సాగించేవారమని తెలిపారు. మా వాలంటరీ వచ్చి చేదోడు పథకం గూర్చి తెలియజేయడంతో ఆ పథకానికి దరఖాస్తు చేసుకున్నానని పుట్టిన తేదీ కొంచెం తప్పుపడడంతో ఆ పథకం ఆగిందని వాలంటరీ వచ్చి తెలియజేయడంతో పుట్టిన తేదీ సరి చేసుకొని తిరిగి సర్టిఫికెట్ జతచేయడంతో చేదోడు పథకానికి అర్హత పొందానని, ఈ పథకం ద్వారా చేదోడు పథకం ద్వారా 10 వేల రూపాయలు మంజూరయ్యాయని, అంతేకాక అమ్మఒడి కింద 15 వేల రూపాయలు అందాయని, జగనన్న ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. సొంత ఇంటికల కూడా నెరవేరిందని, త్వరలో సొంత ఇంట్లో గృహప్రవేశం చేస్తున్నానని తెలియజేయడానికి ఎంతో సంతోసిస్తున్నన్నారు. ఇదంతా కేవలం జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిందని, జగనన్నకు జీవితాంతం ఋణపడి ఉంటానని తెలియజేసారు. పార్వతీపురం బంగారమ్మ కోలనీకి చెందిన పి. లలిత మాట్లాడుతూ తన భర్త ఆటో నడుపుతూ చాలీచాలని ఆదాయంతో జీవనం కోనసాగిస్తు న్నామన్నారు. వాలంటరీ ద్వారా చేదోడు పథకానికి దరఖాస్తు పెట్టుకున్నానని, డోర్ నంబర్ తప్పు పడడంతో పథకం అందలేదన్నారు. డోర్ నెంబరు సరిచేసుకొని తిరిగి దరఖాస్తు పెట్టుకోవాలని మా వాలంటరీ వచ్చి తెలియజేయడంతో డోర్ నెంబరు సరి చేసుకోవడంతో చేదోడు పథకం పథకానికి అర్హత పొందానన్నారు. నా ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని తెలియడంతో ఆనందం వ్యక్తంచేసారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత మా పిల్లలకు అమ్మఒడి పథకం ద్వారా 45 వేల రూపాయలు అందాయన్నారు. మావారికి వాహన మిత్ర పథకం ద్వారా 40 వేల రూపాయలు అందాయన్నారు. జగనన్న ఇంటి స్థలం వచ్చిందని, సొంత ఇంటికల కూడా నెరవేరనుందన్నారు. తన కుమారుడు తొమ్మిదవ తరగతి చదువుతున్నాడని, ప్రభుత్వం వారు టాబ్ ఇచ్చారన్నారు. దానితో ఇంగ్లీష్ మీడియం చదువుతున్నాడన్నారు. అంతే కాకుండా తన భర్తకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5. లక్షల రూపాయలతో హార్ట్ ఆపరేషన్ చేయించామన్నారు. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత నెలకు ఆరోగ్య మిత్ర పథకం ద్వారా రూ. 6 వేలు చొప్పున రెండు మాసాలు సొమ్ము వచ్చాయన్నారు. జగనన్న లేకపోతే నేను ఆపరేషన్ చేయించలేక పోయేవాళ్ళమని, తనభర్త బ్రతికేవారు కాదని, మా వారు బ్రతికి ఉన్నారంటే దానికి కారణం జగనన్నే కారణమని జగనన్నకు జీవితాంతం ఋణపడి ఉంటామని తెలియజేసారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలు

విశాలాంధ్ర -నెల్లిమర్ల: గ్రామీణ ప్రాంతాల వారికి ఆర్టీసీ సేవలందించడం ధ్యేయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. విజయనగరం వయా కొండవెలగాడ గజపతినగరం ఆర్టీసీ సర్వీసును కొండవెలగాడలో ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ గదల బంగారమ్మతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్టీసీ సర్వీసు విజయనగరం వయా కొండవెలగాడ, చిన బూరాడపేట, పెదబూరాడపేట, పారసాం, నడుపూరు, భూపాలపురం మీదుగా గజపతినగరం చేరుకుంటుందని చెప్పారు. ఈ ఆర్టీసీ సర్వీసు విద్యార్థులు, దినసరి కూలీలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కౌమార దశలో బాలికలు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: కౌమార దశలో బాలికలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎహెచ్ కౌన్సిలర్ ఎం లావణ్య కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ కౌమార దశలో బాలికలకు శరీరంలో మార్పులు చోటు చేసుకుంటాయని చెప్పారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. బాల్యవివాహాలు చేసుకుని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థునులకు రక్త పరీక్షలు నిర్వహించారు.

గుర్ల ప్రాజెక్టు ను పూర్తి చేయాలి

పాతికేళ్ల రైతులు కాలం నెరవేరేనా!

తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రాజెక్టు కు అదనపు నిధులు మంజూరు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-మెంటాడ: గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గుర్ల ప్రాజెక్టు పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈసంధర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ పాతికేళ్లుగా గుర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాక రైతులు కాలం సాకారం అయ్యేనా ఎదురు చూపులే తప్ప సాగునీటిని కష్టాలు తప్పడంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ప్రాజేక్టుకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి లు గొర్లె మునలినాయుడు,రెడ్డి రాజగోపాల్,గిరిజన సంఘ మండల కార్యదర్శి తామారాపల్లి సోములు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంద్రేటీ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పనులు సకాలంలో పూర్తిచేసి ప్లాంటేషన్ ఏర్పాటు



విశాలాంధ్ర-పార్వతీపురం: రీసర్వే పనులు సకాలంలో పూర్తిచేసి సరిహద్దురాళ్ల ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం సిసిఎల్ఎ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే పై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో రీసర్వే, తహశీల్దారు లాగిన్ పెండింగు, అసైన్డ్ భూముల గుర్తింపు, ఫైనల్ ఆర్ఒఆర్, స్టోన్ ప్లాంటేషను తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరు కార్యాలయం నుండి ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, అదికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు మండల పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు గురువారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా భాగంగా విద్యార్థులకు పెడు తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల టెస్ట్ బుక్స్, విద్యార్థులు చదవడం రాయడం వంటి నైపుణ్యతను ఎంఈఓ పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పథకాలు మంజూరు

కలెక్టరు నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించిన నవరత్నాలు ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమానికి కలెక్టరు కార్యాలయం నుండి జిల్లా కలెక్టరు, లబ్ధిదారులు వర్చువల్ గా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు జిల్లాలో 3,915 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన 3.99 కోట్ల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలకు అర్హులై ఉండి అవసరమైన ధృవపత్రాలు పొందలేక సాంకేతిక కారణాలతో పథకాలు పొందలేక పోయిన, కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులకు మరల ధరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించి వారికి ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ పథకాలు మంజూరు చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని తెలిపారు. జిల్లాలో అటువంటి లబ్ధిదారులను గుర్తించి వారికి అవసరమైన దృవీకరణ పత్రాలను జగనన్న సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా అందించి 253 మందికి అమ్మఒడి, 1,267 మందికి చేదోడు, 30 మందికి ఇబిసి నేస్తం, 1,852 మందికి వసతి దీవెన, 353 మందికి ఆసరా, 113 మంది రైతులకు పథకాలు మంజూరు చేసి ముఖ్యమంత్రి నేరుగా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలలోనికి నిధులు వేసినట్లు తెలిపారు. పథకాలకు అర్హులై ఉండి అవసరమైన ధృవపత్రాలు పొందలేక మరియు సాంకేతిక కారణాలతో పథకాలు పొందలేక పోయిన వారు, కొత్తగా అర్హత పొందిన వారు ఎవరైనా సచివాలయంలో సంప్రదించి అవసరమైన పత్రాలను పొందుపర్చి ధరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎండి గయాజుద్దీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పలుచోట్ల చంద్రయాన్- 3 విజయోత్సవ వేడుకలు



విశాలాంధ్ర -కురుపాం: చంద్రయాన్.3 ,విక్రమ్ చందమామ పై ల్యాండింగ్ విజయోత్సవ సంబరాలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. గుమ్మలక్ష్మీ పురం కెజిబివిలో ప్రిన్సిపాల్ చుక్క శ్రీరంజని ఆద్వర్యంలో విద్యార్థులు చంద్రయాన్ నమూనా వేసి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. విక్రమ్ పనితీరును విద్యార్థులు కు వివరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇస్రో ఆకారంలో ఏర్పడి శుభాకాంక్షలు తెలియజేశారు. జియ్యమ్మవలస మండలం పెదమేరంగి కూడలిలో తిరుమల సాయి విద్యానికేతన్ విద్యార్థులు జాతీయ పథాకంతో ర్యాలీ చేపట్టారు.

జగన్నాథవలసలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-వంగర: వంగర మండలంలోని మద్దువలస రైతు భరోసా కేంద్రం పరిధిలో జగన్నాథవలస లో మండల వ్యవసాయ అధికారి టీ కన్నబాబు పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా సమగ్ర వ్యవసాయ పర్యావరణ (ఏ ఇ ఎస్ ఏ) శత్రు పురుగుల మిత్ర పురుగుల నిష్పత్తి వీటి ఆధారంగా క్రిమిసంహారకాల వాడకం తదితర వాటిపై రుతులకు తెలియ జేశారు. అంతేకాకుండా సమగ్ర నీటి యజమాన్యం, పిలకల కత్తిరింపు ఐదు శాతం ఆకు చిగురులు తుంచడం ప్రయోగం నిర్వహించడమైనది.దీని వలన దిగుబడిపై ఎటువంటి ప్రభావం ఉంటుం దో తెలియజేశారు. పొలంబడి ముఖ్య ఉద్దేశం ప్రతి రైతు తనకు తానే స్వయంగా చీడపీడలు తదితర అంశాలపై నిర్ణయం తీసుకునే విధంగా వ్యవసాయ శాస్త్రవేత్తగా చేయడమే దీని ముఖ్య ఉద్దేశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టీ కన్న బాబు, వి ఏ ఏ పద్మజ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం పట్టణ వాసులు ఇక్కట్లు

కొళాయి ద్వారా వస్తున్న బురదనీరు

విశాలాంధ్ర-పాలకొండ: నగర పంచాయతీ పరిధిలో 20వార్డులు ఉన్నాయి. గత వారం రోజులుగా పట్టణ పరిధిలో 1, 2, 11, 12, 15, 16, 20 వార్డుల్లో తాగునీటి కోసం ఆ వార్డుల్లో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారం రోజుల నుంచి, తాజాగా గురువారం కూడా నగర పంచాయతీ పరిధిలో ఉన్న కొళాయి ద్వారా దుర్గంధభరితమైన మురుగునీరు రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరో పక్క వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో కనీసం మంచినీరు కూడా రాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంత ప్రజలు మీడియా తో ప్రజలు వారు పడుతున్నట్లు బాధలను వెల్లగక్కుతున్నారు. వాట్సప్ గ్రూపుల్లో నగర పంచాయతీ పరిధిలో ఉన్న నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా అవుతున్న మురుగునీటిని బాటిళ్లతో, బిందెలతో వాటిని పట్టి ఫోటోలు తీసి పాలకొండ వాట్సప్ గ్రూపుల్లో పెట్టి వారి బాధలను తెలిసే విధంగా వెల్లడిస్తున్నారు. తాగునీరు సరఫరా చేయడంలో నగర పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారని, ఇది గత కొన్ని సంవత్సరాలు తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆందోళనకు గురవుతున్నారు. సక్రమంగా మంచినీరు సరఫరా చేయకపోయినా చెల్లించాల్సిన పన్నులను చెల్లిస్తున్నప్పటికీ ప్రజలకు ఉపయోగపడే తాగునీటిని సరఫరా చేయడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రతీ ఏడాది సురక్షితమైన తాగునీరు అందించేందుకు లక్షలాది రూపాయిలను మరమ్మతులు రిపేర్లు, లీకులు, మోటార్లు రిపేర్లు పేరుతో గుటకాయస్వాహా చేస్తున్నారని పట్టణ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్న ఇప్పటికైనా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు కల్పించుకొని పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇదే అంశంపై విశాలాంధ్ర గురువారం కమిషనర్ ఎన్. సర్వేశ్వరరావు వద్ద ప్రస్తావించగా. బదులిస్తూ పట్టణ ప్రాంతంలో పైపులైన్ ద్వారా మురుగునీరు రావడం వాస్తవమేనని, ఈ పైపులైన్లు పాత పైపులు కావడంతో వస్తున్నాయని ఇప్పటికే పైపులను, ట్యాంకులను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి యుద్ధప్రాతిపదికన పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందిసామని తెలిపారు.